బుధవారం

19 -11- 2025

విజయనగరం : ప్రచురణ

సంపుటి : 02 సంచిక : 260

పేజిలు : 04, వెల రూ. 2రూ/

ఎడిటర్ : మజ్జి శివ కుమార్..

Published by :
Vizianagaram, Visakhapatnam, Srikakulam, Parvathipuram manyam, Anakapalli, Kurnool, Alluri, Guntur, Vijayawada, East & West Godavari,Tirupathi, Hyderabad

www.prajaswamyamtelugudaily.com

స్థాపితం : 2008

RNI No. APTEL/2008/24928
Postal Registration No. : VZM/22/2020-2022
Period of Renewal. : 01-01-2023 to 31-12-2025


# ప్రజాస్వామ్యం

తెలుగు దినపత్రిక

PRAJASWAMYAM TELUGU DAILY (ANDHRA & TELANGANA)


న్యూస్ పేపర్స్ యాజమాన్యానికి శుభవార్త



అతి తక్కువ ధరలకే బ్లాక్ అండ్ వైట్, మల్టీకలర్ దినపత్రికలు, వార పత్రికలు, పక్ష పత్రికలు మరియు మాస పత్రికలు ప్రింటింగ్ చేయబడును

ట్రాన్స్‌పోర్ట్ సదుపాయం కలదు

ఇట్లు
ప్రజాస్వామ్యం తెలుగు దినపత్రిక ప్రింటింగ్ యూనిట్

Cell : 93470 64455


## తిరుమలలో ఎడతెరిపి లేని వర్షం - భక్తుల ఇబ్బందులు

తిరుచానూరులో ప్రారంభమైన కార్తిక బ్రహ్మోత్సవాలు

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమలలో నేడు టీటీడీ అత్యవసర ధర్మకర్తల మండలి సమావేశం



తిరుపతి : తిరుమలలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. అల్పపీడనం ప్రభావంతో వేకువజామున మొదలైన వర్షం నిరంతరంగా పడుతోంది. మిగతా..2లో

## ఉగ్రవాదం నుంచి ప్రజలను రక్షించుకునే హక్కు భారత్‌కు ఉంది

షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్‌లో జైశంకర్ సందేశం

ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా సహించకూడదన్న జైశంకర్

ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించకూడదన్న జైశంకర్



ఢిల్లీ భారత ప్రజలను ఉగ్రవాదం నుంచి రక్షించుకునే హక్కు దేశానికి ఉందని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. రష్యాలో జరిగిన షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్‌లో ఆయన ఉగ్రవాదానికి వ్యతిరేకంగా గట్టిగా మాట్లాడారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దానిని సహించకూడదని ఆయన అన్నారు. ఉగ్రవాదం విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించే ధోరణి ఉండకూడదని ఆయన తేల్చి చెప్పారు. ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించరాదని స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం అనేది మిగతా..2లో

## ఏపీలో ప్రతి కుటుంబానికీ రూ.25 లక్షల ఆరోగ్య బీమా... యూనివర్సల్ హెల్త్ పాలసీని ప్రకటించిన ప్రభుత్వం




- ఏపీలో ప్రతి కుటుంబానికి యూనివర్సల్ హెల్త్ పాలసీ
- వైద్య సేవల కవరేజీ రూ.25 లక్షలకు పెంపు
- పేద, ధనిక వర్గాలందరికీ ఈ పథకం వర్తింపు
- గతంలోని వేర్వేరు ప్యాకేజీల విధానానికి స్వస్తి
- రాష్ట్రవ్యాప్తంగా 1.63 కోట్ల కుటుంబాలకు మేలు

## నితీశ్ ప్రమాణ స్వీకారానికి చంద్రబాబు, లోకేశ్...

# ఈ నెల 20న పాట్నాకు పయనం

- బీహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘనవిజయం
- ఎల్లుండి సీఎంగా నితీశ్ కుమార్ ప్రమాణస్వీకారం
- ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ లకు ఆహ్వానం



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ బీహార్ పర్యటనకు వెళ్లనున్నారు. బీహార్ ముఖ్యమంత్రిగా జేడీయూ అధినేత నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా వారికి ఆహ్వానం అందింది. ఈ మేరకు ఇరువురు నేతలు ఈ నెల 20వ తేదీన పాట్నాకు వెళ్లనున్నారు. ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి నారా లోకేశ్ ఎన్డీఏ కూటమి తరఫున ప్రచారంలో చురుగ్గా పాల్గొన్న విషయం తెలిసిందే. ఎన్నికల సమయంలో ఆయన రాష్ట్రంలో పర్యటించి, పలు ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అంతేకాకుండా, తన పర్యటనలో భాగంగా పలువురు బీహార్ పారిశ్రామికవేత్తలతో సమావేశమై చర్చలు జరిపారు. మిగతా..2లో

## డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు


# వైకుంఠద్వార దర్శనాలు

- అన్నమయ్య భవన్‌లో టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం
- టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన వైకుంఠద్వార దర్శనాలపై కీలక చర్చ
- పరకామణి చోరీ కేసుపై మరో కేసు నమోదుకు తీర్మానం



మిగతాది 2లో

## నా మాజీ భార్యను హింసిస్తే స్టేషన్‌ను పేల్చేస్తా బెంగళూరు మెట్రోకు వ్యక్తి బెదిరింపు





- బెంగళూరు మెట్రో రైల్వే కార్పోరేషన్ లిమిటెడ్ ఖాతాకు బెదిరింపు ఇమెయిల్
- బాంబు పెట్టి పేల్చేస్తానని హెచ్చరించిన దుండగుడు- పోలీసుల అదుపులో నిందితుడు

## బీజేపీ కనుసన్నల్లో పనిచేయడం లేదని ఈసీ

# నిరూపించుకోవాల్సిందే

12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఆఫీస్ బేరర్లతో మంగళవారం ఢిల్లీలో ఖర్గే భేటీ




ఢిల్లీ : బీజేపీ కనుసన్నల్లో పనిచేయడం లేదని కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) వెంటనే నిరూపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఈసీ నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ తీవ్ర విచారకరంగా ఉందని ఆయన ఆరోపించారు. ఓట్ల చోరీకి పాల్పడేందుకు ఒక అస్త్రంగా ఎస్ఐఆర్ ప్రక్రియను ఈసీ దుర్వినియోగం చేస్తోందన్నారు. ప్రస్తుతం ఎస్ఐఆర్ జరుగుతున్న 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఆఫీస్ బేరర్లతో మంగళవారం ఢిల్లీలో ఖర్గే భేటీ అయ్యారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత వ్యవహారాలు) కేసీ వేణుగోపాల్, ఆయా రాష్ట్రాలు/యూటీల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఐసీసీ ఇంఛార్జ్‌లు, ఏఐసీసీ కార్యదర్శులు, సీఎల్పీ నేతలు పాల్గొన్నారు. ఈ వివరాలతో ఎక్స్ వేదికగా మిగతా..2లో

## ఎర్రకోట బాంబు పేలుడు సహకుట్రదారు

# జసీర్‌కు 10 రోజుల 'ఎన్ఐఏ' కస్టడీ

- ఎన్ఐఏ అభ్యర్థన మేరకు కస్టడీకి అనుమతిచ్చిన పటియాలా హౌస్ కోర్టు
- పేలుడుకు ముందు నబీకి జసీర్ సాంకేతిక సాయం అందించినట్టు గుర్తింపు



ఢిల్లీ : ఎర్రకోట సమీపంలో కారు బాంబు పేలుడులో సహకుట్రదారు జసీర్ బిలాల్‌ను ఢిల్లీలోని పటియాలా హౌస్ కోర్టు 10 రోజుల కస్టడీకి అనుమతించింది. అభ్యర్థన మేరకు న్యాయమూర్తి జస్టిస్ అంజూ బజాజ్ చంద్నా కస్టడీకి అనుమతి ఇచ్చారు. జసీర్ బిలాల్‌ను కోర్టుకు తీసుకెళ్లిన సమయంలో ఆ ప్రాంతంలో భారీగా పోలీసులు, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలను మోహరించారు. అనంతనాగ్ జిల్లా కాజీగుండ్ నివాసి అయిన జసీర్‌ను సోమవారం శ్రీనగర్‌లో అరెస్టు చేశారు. కారు బాంబు ఘటనకు ముందు జసీర్ సాంకేతిక సహాయం అందించినట్టు తెలిపింది. డ్రోన్లలో మార్పులు చేయడంతో పాటు, రాకెట్లను తయారీ చేసేందుకు ప్రయత్నించాడని పేర్కొంది. ఉగ్ర కుట్ర కేసులో అరెస్టైన నిందితుల సమాచారం ఆధారంగా శ్రీనగర్ పోలీసులు ఇప్పటికే జాసిర్‌ను అదుపులోకి తీసుకున్నారు. తాను గతేడాది అక్టోబర్‌లో కుల్గాంలో ఉగ్ర నెట్‌వర్క్ సభ్యులను కలిశానని, అక్కడి నుంచి తనను అల్ ఫలా విశ్వవిద్యాలయంలోని అద్దె వసతి గృహానికి తీసుకెళ్లారని జాసిర్ తెలిపాడు. "నన్ను 'జైషే మహమ్మద్' ఉగ్రసంస్థకు సహాయకుడిగా మిగతా..2లో

## అర్బన్ నక్సలైట్లను నమ్మి మోసపోకండి: మావోయిస్టులకు బండి సంజయ్ పిలుపు




- ఏ పార్టీ అధికారంలో ఉన్నా అర్బన్ నక్సలైట్లు పైరవీలు చేసుకుంటారని ఆరోపణ
- అర్బన్ నక్సలైట్ల మాటలు నమ్మి అమాయక పేదలు తుపాకీ పట్టి అడవుల్లో తిరుగుతున్నారని విమర్శ
- అర్బన్ నక్సలైట్లు దేశద్రోహులంటూ ఫైర్

## దేశానికి పెద్దన్నగా నరేంద్ర మోదీ సహకరిస్తే

# అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయి

- తెలంగాణ ప్రాజెక్టులకు త్వరగా అనుమతులు మంజూరు చేయాలని కోరిన ముఖ్యమంత్రి
- ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలన్న రేవంత్ రెడ్డి
- ఆర్థికంగా ఎదిగిన దేశంగా భారత్‌ను అభివృద్ధి చేసేందుకు కేంద్రం కృషి చేస్తోందన్న సీఎం



హైదరాబాద్: దేశానికి పెద్దన్నగా ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకరిస్తే అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని హోటల్ ఐటీసీ కోహినూర్‌లో నైరుతి రాష్ట్రాల పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం త్వరగా అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు లభిస్తే మిగతా..2లో

## మహిళా స్వయం సహాయక

# బృందాలకు 600 బస్సులు



- తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారతకు ఒక పూర్తి స్థాయి కార్యాచరణ మొదలుపెట్టింది.
- ఆర్టీసీ బస్సులకు యజమానులయ్యే అవకాశాన్ని ఇస్తోంది.
- తెలంగాణలోని మహిళా స్వయం సహాయక బృందాలకు మొత్తం 600 బస్సులు అందించనుంది.

హైదరాబాద్, నవంబర్, 18: తెలంగాణలోని రేవంత్ రెడ్డి సర్కార్ గ్రామీణ మహిళల సాధికారత కోసం మరో అద్భుతమైన మిగతా..2లో

ప్రజాస్వామ్యం
తెలుగు దినపత్రిక
PRAJASWAMYAM TELUGU DAILY
బుధవారం- 19 - నవంబర్- 2025

మొదటి పేజి తరువాయి

## సౌదీ బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం...

రూ. 5 లక్షల పరిహారం అందజేయాలని నిర్ణయించింది. ఈ మేరకు మంత్రివర్గం తీర్మానించింది. మక్కా నుంచి మదీనాకు యాత్రికులను తీసుకువెళుతున్న బస్సుకు ప్రమాదం జరిగిన దుర్ఘటనలో 45 మంది మృతి చెందిన విషయం విదితమే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం ఈ ఘటనపై తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసింది. ప్రభుత్వ ప్రతినిధి బృందంగా మంత్రి అజారుద్దీన్, మజ్లిస్ ఎమ్మెల్యే, మరియు మైనార్టీ విభాగానికి చెందిన ఒక అధికారి వెంటనే సౌదీ అరేబియాకు వెళ్లాలని మంత్రివర్గ సమావేశం నిర్ణయించింది. మరణించిన వారి కుటుంబ సభ్యుల అభీష్టం మేరకు మృతదేహాలను అక్కడే మత సంప్రదాయాల ప్రకారం అంత్యక్రియలు నిర్వహించడానికి, ఒక్కో బాధిత కుటుంబం నుంచి ఇద్దరు కుటుంబ సభ్యులను సౌదీ అరేబియాకు తీసుకువెళ్లడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## వచ్చే ఏడాది ఫిబ్రవరి 1 నుంచి ఢిల్లీ-షాంఘై మధ్య నాన్‌స్టాప్ విమానాలు

దాదాపు ఆరేళ్ల విరామం తర్వాత చైనాకు మళ్లీ తమ సర్వీసులను నడుపుతున్నట్టు వెల్లడించింది. వచ్చే ఏడాది (2026) ఫిబ్రవరి 1 నుంచి ఢిల్లీ, చైనాలోని షాంఘై నగరాల మధ్య నాన్‌స్టాప్ విమానాలను నడపనున్నట్లు తెలిపింది. ఈ మార్గంలో వారానికి నాలుగు సార్లు బోయింగ్ 787-8 విమానాలతో సేవలు అందిస్తామని ఎయిరిండియా పేర్కొంది. ఈ విమానంలో బిజినెస్ క్లాస్‌లో 18 ఫ్లాట్ బెడ్ సీట్లు, ఎకానమీ క్లాస్‌లో 238 విశాలమైన సీట్లు అందుబాటులో ఉంటాయని వివరించింది. అంతేకాకుండా, అవసరమైన అనుమతులు లభిస్తే 2026లోనే ముంబై నుంచి కూడా షాంఘైకి నాన్‌స్టాప్ సర్వీసులను ప్రారంభించాలని యోచిస్తున్నట్లు సంస్థ తెలిపింది. ఈ సర్వీసుల పునఃప్రారంభంపై ఎయిరిండియా సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ మాట్లాడుతూ, “ఇది కేవలం ఒక కొత్త మార్గాన్ని ప్రారంభించడం కాదు. రెండు గొప్ప ప్రాచీన నాగరికతలు, ఆధునిక ఆర్థిక శక్తుల మధ్య ఇదొక వారధి వంటిది. వాణిజ్యం, విద్య, వైద్యం, సాంస్కృతిక రంగాల్లో ప్రయాణికులకు అవకాశాలు కల్పిస్తున్నందుకు సంతోషంగా ఉంది” అని అన్నారు. 2020 ప్రారంభంలో నిలిచిపోయిన విమాన సంబంధాలను పునరుద్ధరించేందుకు ఇటీవల భారత్-చైనా మధ్య కుదిరిన దౌత్య ఒప్పందాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సర్వీసుల కోసం దశలవారీగా బుకింగ్స్ ప్రారంభిస్తున్నట్లు ఎయిరిండియా ప్రకటించింది. కాగా, ఇటీవలే ఇండిగో సంస్థ కూడా ఢిల్లీ నుంచి చైనాలోని గ్వాంగ్‌జౌకు రోజువారీ విమాన సర్వీసులను ప్రారంభించిన విషయం తెలిసిందే.

## మరణశిక్షపై తొలిసారిగా స్పందించిన షేక్ హసీనా

రాజకీయంగా అంతం చేయాలనే దురుద్దేశంతోనే ఈ కుట్ర పన్నారని” ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యూనస్ పాలనలో దేశంలో ప్రజా సేవలు కుప్పకూలాయని, శాంతిభద్రతలు క్షీణించాయని ఆమె విమర్శించారు. గతేడాది జరిగిన ఆందోళనల్లో ఇరువర్గాల మరణాల పట్ల తాను విచారం వ్యక్తం చేస్తున్నానని, అయితే నిరసనకారులను చంపమని తాను గానీ, తన పార్టీ నేతలు గానీ ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హసీనా స్పష్టం చేశారు. తనపై మోపిన ఆరోపణలను సరైన న్యాయస్థానం ముందు ఎదుర్కోవడానికి తాను భయపడనని తెలిపారు. ఈ కేసును హేగ్‌లోని అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసీసీ) ముందు విచారణ జరపాలని తాను తాత్కాలిక ప్రభుత్వానికి సవాల్ విసురుతున్నానని, అక్కడ తాను నిర్దోషిగా బయటకు వస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఐసీసీ విచారణ జరిపితే తమ మానవ హక్కుల ఉల్లంఘనలు బయటపడతాయనే భయంతోనే తాత్కాలిక ప్రభుత్వం తన సవాల్‌ను స్వీకరించడం లేదని ఆమె ఆరోపించారు.

## సౌదీ అరేబియా ప్రమాదం... ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి

సౌదీ అరేబియా ప్రభుత్వ అధికారులతో భారత ప్రతినిధులు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారని ఆయన తెలిపారు. మదీనా-మక్కా రహదారిపై జరిగిన బస్సు ప్రమాదంలో భారతీయులు ప్రాణాలు కోల్పోవడం తనను తీవ్రంగా కలిచివేసిందని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు అన్నారు. రాయబార కార్యాలయ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. అధికారులు ప్రమాదానికి సంబంధించిన మరిన్ని వివరాలు సేకరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు కిరణ్ రిజిజు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కష్ట సమయంలో వారికి దేవుడు ధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.

## ఐబొమ్మ నిర్వాహకుడి అరెస్ట్... సజ్జనార్ కు పవన్ కల్యాణ్ అభినందనలు

అమరావతి : ప్రముఖ పైరసీ వెబ్‌సైట్లు ‘ఐబొమ్మ’, ‘బప్పం టీవీ’ నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్ట్ చేసిన హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులను, నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌ను ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందించారు. చిత్ర పరిశ్రమకు తీవ్ర నష్టం కలిగిస్తున్న పైరసీపై ఉక్కుపాదం మోపడం స్వాగతించదగ్గ పరిణామమని ట్వీట్ చేశారు. “సినిమా పైరసీ ముఠాను అరెస్ట్ చేసిన హైదరాబాద్ పోలీసులకు, సిటీ కమిషనర్ వీసీ సజ్జనార్ కి అభినందనలు. డబ్బుల రూపంలోనే కాదు, సృజనాత్మకతనూ పెట్టుబడిగా పెట్టి నిర్మించే సినిమాలను విడుదలైన రోజునే ఇంటర్నెట్ లో పోస్ట్ చేస్తున్న ముఠాల వల్ల చిత్ర పరిశ్రమ తీవ్రంగా నష్టపోతోంది. సినిమా విడుదలే ఒక మహా యజ్ఞంగా మారిపోయిన తరుణంలో పైరసీ ముఠాలను కట్టడి చేయడం దర్శకనిర్మాతలకు సాధ్యం కావడం లేదు. పైరసీలో కీలకంగా ఉన్న ఐబొమ్మ, బప్పమ్ వెబ్ సైట్ల నిర్వాహకుడిని హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేసి, అతనితోనే వాటిని మూయించివేయడం స్వాగతించదగ్గ పరిణామం. పోలీసులకు సవాల్ విసిరే స్థాయికి పైరసీ ముఠాలు వచ్చిన తరుణంలో హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసు బృందం చేసిన ఆపరేషన్ విజయవంతమైంది. ఈ ఆపరేషన్లో భాగమైన పోలీసులకు, సిటీ కమిషనర్ వీసీసజ్జనార్ కు అభినందనలు తెలియచేస్తున్నాను. బెట్టింగ్ మాఫియా, పొంజీ స్కీమ్స్ లాంటివాటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి, వాటి వల్ల ప్రజలు ఏ విధంగా ఆర్థికంగా చితికిపోతున్నారో సజ్జనార్ చైతన్యపరుస్తున్నారు. ఆయనతో ఓ సందర్భంలో సమావేశమైనప్పుడు పొంజీ స్కీమ్స్ మూలంగా ప్రజలు ఆర్థికంగా ఏ విధంగా మోసానికి గురై నష్టపోతున్నారో వివరించారు. అలాగే బెట్టింగ్ యాప్స్ ను నియంత్రించేందుకు సజ్జనార్ చేపట్టిన కార్యక్రమం అన్ని రాష్ట్రాల్లోనూ కదలిక తీసుకువచ్చింది. ఆయన నేతృత్వంలో చేపట్టే చర్యలు కచ్చితంగా తెలుగు సినిమాకే కాదు యావత్ భారతీయ చిత్ర పరిశ్రమకు మేలు చేస్తాయి” అని పవన్ కల్యాణ్ వివరించారు.

## అంగన్వాడీ చిన్నారుల కోసం ప్రభుత్వం సరికొత్త స్కీమ్.. దేశంలోనే తొలిసారిగా..

“అభివృద్ధిలో వెనుకున్న ములుగు జిల్లాను ఈ కార్యక్రమానికి పైలట్ ప్రాజెక్టుగా ఎంచుకోవడం జరిగిందని సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమం విజయాన్ని బట్టి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తామన్నారు. ఈ విజయవంతానికి అంగన్వాడీ టీచర్లు చురుకైన పాత్ర పోషించాలని మంత్రి సూచించారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ కేంద్రాలు పనిచేసేలా అంగన్వాడీ టీచర్లు అంకితభావంతో కృషి చేయాలన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులను కలిసి అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను వివరించాలని కోరారు.

నిర్లక్ష్యం చేస్తే ఆస్తుల జప్తు

మంత్రి సీతక్క ఇదే వేదికపై వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే పిల్లలకు గట్టి హెచ్చరిక చేశారు. “తల్లిదండ్రులను ఎవరైతే పిల్లలు నిర్లక్ష్యం చేస్తారో వారి నుండి ఆస్తులను జప్తు చేసి తల్లిదండ్రుల పేరు మీదకు మార్చడం జరుగుతుందని తెలిపారు

బాల్య వివాహాలు వద్దు

అనంతరం బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాలపై ఏర్పాటు చేసిన పోస్టర్లను మంత్రి ఆవిష్కరించారు. బాల్య వివాహాలు పిల్లల అభివృద్ధికి విఘాతమని, ములుగును బాల్య వివాహాలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు.

## సౌదీలో బస్సు ప్రమాదం.. రంగంలోకి కేటీఆర్.. మైనార్టీ నేతలకు కీలక ఆదేశాలు

కుటుంబాలకు అండగా నిలవడానికి తెలంగాణ బీఆర్ఎస్ నాయకత్వం అప్రమత్తమైంది. ప్రమాద సమాచారం అందిన వెంటనే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రంగంలోకి దిగారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను పరామర్శించేందుకు, అవసరమైన సహాయ చర్యలను పరిశీలించేందుకు సౌదీకి వెళ్లాలని బీఆర్ఎస్ మైనార్టీ నేతలకు కేటీఆర్ సూచించినట్లు సమాచారం. ఈ క్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీతో సహా పలువురు సీనియర్ మైనార్టీ నేతలతో కేటీఆర్ ఫోన్‌లో మాట్లాడి అవసరమైన మార్గదర్శకాలు ఇచ్చినట్లు తెలిసింది.

పిల్లర్స్ తవ్వితే.. కుంగిన 5 అంతస్తుల భవనం..

కేటీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ మైనార్టీ నాయకుల ప్రత్యేక బృందం సౌదీకి బయలుదేరేందుకు ఏర్పాట్లు ప్రారంభించింది. పరిస్థితులు తెలుసుకుని బాధిత కుటుంబాలతో సమన్వయం చేసేందుకు ఈ బృందం అక్కడికి వెళ్లనుంది. ఇదిలా ఉండగా, సౌదీ బస్సు ప్రమాదంపై తెలంగాణ హజ్ కమిటీ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ ఘటనలో 45 మంది మృతి చెందినట్లు హజ్ కమిటీ స్పష్టం చేసింది. మరణించిన వారంతా హైదరాబాద్‌కు చెందినవారేనని వెల్లడించింది. సౌదీ ప్రమాదంతో మైనార్టీ సంఘాలలో తీవ్ర విషాదం నెలకొన్న నేపథ్యంలో, బాధిత కుటుంబాలకు సహాయ చర్యలను వేగవంతం చేయడానికి ప్రభుత్వ,

# విశాఖ ఉక్కుపై ప్రభుత్వం కీలక ప్రకటన

మొదటి పేజి తరువాయి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించినట్లు తెలిపింది. ఇక ఓవరాల్ కెపాసిటీ యుటిలైజేషన్‌ను 17 నెలల్లో 48 నుంచి 79 శాతానికి పెంచినట్లు సోదాహరణగా వివరించింది. దేశంలో మరే పబ్లిక్ సెక్టార్ కంపెనీకీ ఇవ్వని స్థాయిలో ప్రభుత్వాలు ఈ ఆర్థిక సాయం అందించినట్లు ప్రకటించింది.

### ఇంతకీ ఏం జరిగిందంటే..

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ యాజమాన్యం ఇటీవల ఒక సర్క్యులర్ జారీ చేసింది. ఇది కార్మికుల్లో ఆందోళనకు కారణమైనట్లు తెలుస్తోంది. ఉత్పత్తికి అనుగుణంగానే జీతాలు చెల్లిస్తామని ఆ సర్క్యులర్‌లో యాజమాన్యం పేర్కొన్నట్లు కార్మిక సంఘాలు చెబుతున్నాయి. దీని వల్ల నష్టపోతామని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. దాంతో తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు(సోమవారం) ఉక్కు కార్యాలయం ముట్టడికి కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేసేది లేదని సీఎం చంద్రబాబు ఇప్పటికే



ప్రకటించారు. తాజాగా విశాఖ ఉక్కు యాజమాన్యం తీసుకొచ్చిన ఆదేశాలతో ప్రస్తుతం ఈ వివాదం రేగింది. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో తమందరికీ యాజమాన్యం పూర్తి జీతాలు అందజేసిందని కార్మిక సంఘాలు చెబుతున్నాయి. నవంబర్ నుంచి మాత్రం అందుకు భిన్నంగా జీతాలు చెల్లింపు ఉంటుందని యాజమాన్యం చెబుతోందని కార్మిక సంఘాలు అంటున్నాయి. ఉత్పత్తికి అనుగుణంగానే జీతాల చెల్లింపులు ఉంటాయని సంస్థ జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేయడంపై వారంతా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. నిర్ణీత లక్ష్యానికి అనుగుణంగా 100 శాతం ఉత్పత్తి జరిగితేనే 100 శాతం జీతాలు ఇస్తామని యాజమాన్యం ఉత్తర్వుల్లో పేర్కొందని చెబుతున్నారు. దాని వల్ల తాము నష్టపోవాల్సి వస్తుందని వాపోతున్నారు కార్మికులు. ముడి పదార్థాలు సరిగ్గా అందుబాటులో లేవని.. తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని ఆవేదన చెందుతున్నారు. దీని వల్ల లక్షిత ఉత్పత్తి సాధించడం సాధ్యం కావడం లేదని చెబుతున్నారు. ముడి సరకు అందుబాటులో ఉండి.. సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఉంటే.. ఉత్పత్తి సాధ్యమవుతుందని కార్మిక సంఘాలు స్పష్టం చేస్తున్నాయి. అలాంటి వేళ.. ప్రభుత్వం విశాఖ ఉక్కుపై కీలక ప్రకటన చేసినట్లు తెలుస్తోంది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతానికి మించొద్దు

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ : స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల పరిమితికి సంబంధించి సుప్రీంకోర్టు సోమవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. వచ్చే నెలలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం పరిమితికి మించకుండా చూడాలని మహారాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. ఒకవేళ రిజర్వేషన్ కోటా పరిమితులను ఉల్లంఘిస్తే ఎన్నికలను నిలిపివేయాల్సి వస్తుందని హెచ్చరించింది. 2022లో జేకే బాంథియా కమిషన్ తన నివేదికలో? ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీ)కు 27 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సిఫార్సు చేసింది. దానికంటే ముందున్న పరిస్థితి ప్రకారం మాత్రమే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని జస్టిస్ సూర్యకాంత్?, జస్టిస్? జోయ్?మాల్యా బాగ్చిలతో కూడిన సుప్రీం ధర్మాసనం పేర్కొంది. అయితే మహారాష్ట్ర సర్కార్? తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అభ్యర్థన మేరకు తదుపరి విచారణను నవంబర్ 19కి వాయిదా వేసింది. అయితే ఎన్నికల్లో రిజర్వేషన్ల పరిమితి 50 శాతానికి మించకూడదని స్పష్టం చేసింది. “ఇప్పటికే ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైందని, కోర్టు తన ఆర్డర్?ను నిలిపివేయాలన్నదే పిటిషన్ సారాంశమైతే, మేము ఎన్నికలను నిలిపివేస్తాం. ఈ సర్వోన్నత న్యాయస్థానం అధికారాలను మీరు పరీక్షించవద్దు. రాజ్యాంగ ధర్మాసనం నిర్దేశించిన 50 శాతం రిజర్వేషన్ పరిమితిని మేము ఎప్పుడూ పెంచాలని అనుకోలేదు. ఈ ధర్మాసనంలో కూర్చున్న మేము అలా చేయలేము కూడా. బాంథియా కమిషన్ నివేదిక ఇప్పటికీ సబ్?-జ్యూడిస్? పరిధిలో ఉంది. అందుకే అంతకు ముందు ఉన్న పరిస్థితి ప్రకారం ఎన్నికలు నిర్వహించడానికి మేము అనుమతిస్తున్నాం” అని మహారాష్ట్ర సర్కార్?కు సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది.

### ఒకప్పుడు 70 శాతం మేర రిజర్వేషన్లు ఉన్నాయిగా!

కొన్ని సందర్భాల్లో మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల్లో 70 శాతానికి మించి రిజర్వేషన్లు ఇచ్చారని పేర్కొంటూ దాఖలైన పిటిషన్లపై కూడా సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. కాగా, స్థానిక సంస్థల ఎన్నికలకు నామినేషన్ దాఖలు సోమవారంతో ముగిసిందని, సుప్రీంకోర్టు మే 6వ తేదీన ఇచ్చిన ఉత్తర్వును పరిగణనలోకి తీసుకునే ఈ ఎన్నికలు నిర్వహించడానికి మహారాష్ట్ర సర్కార్ సిద్ధమైందని తుషార్ మెహతా సుప్రీంకోర్టుకు తెలిపారు. దీనిపై స్పందించిన జస్టిస్ బాగ్చి కీలక వ్యాఖ్యలు చేశారు. “మాకు పరిస్థితిపై పూర్తి అవగాహన ఉంది. బంథియా కమిటీ నివేదికకు ముందు ఉన్న పరిస్థితులు కొనసాగవచ్చని మేము సూచన చేశాం. అయితే దీని అర్థం 27 శాతం రిజర్వేషన్లు అన్ని వర్గాలకు వర్తింపజేయాలనా? ఒక వేళ అదే జరిగితే, మేము ఇప్పుడు



ఇచ్చిన ఆదేశాలు, గతంలో ఇదే కోర్టు ఇచ్చిన ఉత్తర్వులకు విరుద్ధం అవుతుంది” అని పేర్కొన్నారు.

### మహారాష్ట్ర లోకల్ బాడీ ఎలక్షన్స్?

మహారాష్ట్రలోని 246 మున్సిపల్ కౌన్సిల్స్?, 42 నగర పంచాయితీలకు 2025 డిసెంబర్? 2న ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకోసం ఇప్పటికే నోటిఫికేషన్ విడుదలైంది. దీని ప్రకారం, నవంబర్? 10-17 వరకు నామినేషన్ల దాఖలుకు అవకాశం ఇచ్చారు. దీని తర్వాత నామినేషన్ విత్?డ్రా చేసుకోవడానికి నవంబర్? 25 వరకు గడువు ఇచ్చారు. దీని తర్వాత నవంబర్? 26న అభ్యర్థుల ఫైనల్ లిస్ట్ విడుదల చేస్తారు. డిసెంబర్? 2న ఎన్నికలు అయిన తర్వాత డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు ఉంటుంది.

# పగబట్టిన వాన దేవుడు.. నేడు, రేపు దంచికొట్టుడే!

మొదటి పేజి తరువాయి

నేటి నుంచి తమిళనాడు, కేరళలో భారీ వర్షాలు పడనున్నాయి. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సోమవారం, మంగళవారం భరీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ ప్రకటించింది. దీని ప్రభావంతో నేడు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవనున్నాయి. అలాగే ప్రకాశం, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని సూచనలు జారీ చేసింది. రేపు కూడా నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాల అవకాశముంది. ప్రకాశం,శ్రీసత్యసాయి ,వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. అల్పపీడనం ప్రభావంతో దక్షిణ కోస్తా ప్రాంతాల్లో గంటకు 35 నుంచి 55కిలోమీటర్లు వేగంతో గాలులు వీచే అవకాశముందని అమరావతి



వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఇక ఉత్తర కోస్తాలో పొడి వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. వాయవ్య భారతం నుంచి వీస్తున్న గాలుల ప్రభావంతో కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో చలి పెరిగింది. రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి ఆరు డిగ్రీలు తక్కువగా నమోదవుతున్నాయి. దీంతో నేడు, రేపు రెండు రోజుల్లో చలిగాలులు కొనసాగుతాయని వాతావరణ శాఖ తెలిపింది. ఇక నవంబర్ 21న ఆగ్నేయ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు ఇప్పటికే వెల్లడించిన సంగతి తెలిసిందే. దీని ప్రభావంతో నవంబర్ 24 నుంచి 27 తేదీల మధ్య కోస్తా, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

### తెలంగాణలో వాతావరణం ఇలా..

తెలంగాణలో మాత్రం పరిస్థితి కాస్త భిన్నంగా ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా రాత్రి ఉష్ణోగ్రతలు మరింత పడిపోతున్నాయి. కొన్ని చోట్ల 6 డిగ్రీలకు పడిపోయే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ క్రమంలో రాబోయే మూడు రోజులు 10 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. మిగిలిన జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఆసిఫాబాద్, సంగారెడ్డి, ఆదిలాబాద్, వికారాబాద్, మెదక్, నిర్మల్, భూపాలపల్లి, ములుగు, మంచిర్యాల, వరంగల్ జిల్లాలలో 6 నుండి 10 డిగ్రీల లోపు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. సిర్పూర్.. 7.4, శేరిలింగంపల్లి.. 10, రామచంద్రాపురం.. 11.4, రాజేంద్రనగర్.. 11.9, చందానగర్.. 12.5 చొప్పున ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి.

మొదటి పేజి తరువాయి

# విద్యతో పాటు విలువలు, విశ్వాసం అదే ‘పెహచాన్’

పెహచాన్‌ను ప్రారంభించాలనే ప్రేరణ ఎలా, ఎప్పుడు కలిగింది?

చదువుకునే రోజుల్లో దిల్లీలోని ఓ మురికివాడకు వెళ్లా. అక్కడ పది వేల జనాభా ఉంది. డబ్ల్యూహెచ్‌వో కార్యాలయం, సీఎం కార్యాలయం, రాష్ట్రపతి భవన్, పోలీస్ కమిషనరేట్, ఇండియాగేట్ వంటివి ఆ బస్తీ చుట్టూ ఉన్నాయి. అయినా ఆ బస్తీలో విద్యుత్తు, పాఠశాల, తాగునీటి వసతి, ఆసుపత్రి లేవు. స్థానిక చిన్నారులు మురికి కాలువలో ఈత కొడుతున్నారు. మత్తు పదార్థాలు తీసుకోవడం, యాచన, కూలి పనులతో గడిపేస్తున్నారు. వారి జీవితాలను ఎలాగైనా మార్చాలని అప్పుడే నిర్ణయించుకున్నా. “పెహచాన్? ది స్ట్రీట్? స్కూల్?”కు శ్రీకారం చుట్టాను. ఎలాంటి లాభాపేక్షలేని సంస్థ ఇది. క్రౌడ్? ఫండిగ్ చేసి పేద పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పిస్తున్నాం. ఈ సేవ కోసం హెహచాన్? యాప్? కూడా తీసుకొచ్చాం.

### మీ వీధి బడి దిల్లీ అంతటా ఎలా విస్తరించింది?

ఓ గుడి ముందున్న చెట్టు నీడలో పెహచాన్? పురుడు పోసుకుంది. బస్తీలోని తల్లిదండ్రులను ఒప్పించి పిల్లలకు చదువు చెప్పడం ప్రారంభించా. మొదట్లో పది మంది పిల్లలే వచ్చారు. వారికి పెన్నులు, నోట్ పుస్తకాలు, చాక్లెట్లు వంటి బహుమతులు ఇచ్చి పాఠాలు చెప్పడం ప్రారంభించా. కథలు చెప్పడం వల్ల పిల్లలు ఆసక్తి చూపేవారు. వారాంతాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బోధన జరిగేది. ఆరు నెలలకు విద్యార్థుల సంఖ్య 150కి చేరింది. పదేళ్ల తర్వాత ప్రస్తుతం 1,700 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. 1,200 మంది వాలంటీర్లు నాతో పని చేస్తున్నారు.

పెహచాన్?కి ముందు ఓ సాధారణ ఉద్యోగి మీరు. ఎప్పుడు మీ జీవితం మలుపు తిరిగింది? ఇప్పుడు ఎలా సాగుతోంది?

చదువుకునే వయసు నుంచే సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనేవాడిని. బస్తీకి వెళ్లడం, అక్కడి పరిస్థితులను మార్చాలనే ఆలోచనతో ఉద్యోగాన్ని విడిచి సామాజిక సేవలోకి వెళ్లాను. నేను నడుపుతున్న బడుల్లో పిల్లలకు చదువే కాదు అనేక విషయాలను బోధిస్తున్నాం. సమాజానికి ఏదైనా చేయాలనుకునే వ్యక్తులకు పెహచాన్ ఎప్పటికీ స్వాగతం పలుకుతుంది. మా విద్యార్థులతో కలిసి ముచ్చటించవచ్చు. వారికి పాఠ్యాంశాలు బోధించవచ్చు. మాలాంటి సంస్థలను ప్రారంభించాలనుకునే వారికి మేము పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం.

### పెహచాన్ ఎలాంటి విద్యను అందిస్తోంది?

జీవితాన్ని మార్చేది చదువు ఒక్కటే. చదువుకు దూరమైన పిల్లలను ఒకే చోట చేర్చి, ముగ్గురు లేదా నలుగురు విద్యార్థులను గ్రూపుగా చేసి ఒక వలంటీర్?ను కేటాయించి బోధిస్తున్నాం. పెహచాన్? సెంటర్లు సాధారణ పాఠశాలల మాదిరి కాదు. బలవంతపు చదువులు ఉండవు. బ్రిడ్జి స్కూళ్ల మాదిరిగా పాఠ్యాంశాలు ఉంటాయి. మా వద్ద మూడు రకాల విద్యార్థులుంటారు. కొందరు ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లకు వెళ్లిన తర్వాత కూడా మా సెంటర్లకు వచ్చి అదనపు స్కిల్స్ నేర్చుకుంటారు. మరికొందరు మధ్యలోనే చదువు మానేసిన వారు ఉన్నారు. పూర్తిగా పాఠశాల ముఖమే చూడని వారు మూడో రకం. వారికి అన్ని మెలకువలు నేర్పించి తిరిగి సాధారణ స్కూళ్లలో చేర్పిస్తుంటాం. 12వ తరగతి వరకు చదివిస్తున్నాం. కావాల్సిన విద్యతో పాటు విలువలు, విశ్వాసం ఇక్కడ నేర్పుతాం. విద్యార్థులు తమకు తాము స్ఫూర్తి పొంది జీవితంలో ఎదిగేలా సహాయపడాలని తరచూ మీరు చెబుతుంటారు. అలాంటి దార్శనికత ఉన్న విద్యార్థి ఎవరైనా పెహచాన్? కేంద్రంలో ఉన్నారా? మా తొలి కేంద్రంలో మూడో తరగతి విద్యార్థిగా చేరిన దీపక్ అలాంటి వాడే. తన జీనితాన్ని చక్కగా తీర్చిదిద్దుకున్నాడు. 2017లో




నేను ల్యాప్?టాప్?లో పనిచేసుకుంటుండగా ఓ అబ్బాయి నా వద్దకు వచ్చి ఇదేంటని ప్రశ్నించాడు. కంప్యూటర్ అని చెప్పడంతో, తనకొకటి కావాలని అడిగాడు. 12వ తరగతి పాసైతే కొనిస్తానని చెప్పాను. గతేడాది ఆ కుర్రాడు సీబీఎస్?ఈ 12వ తరగతిలో 86 శాతంతో ఉత్తీర్ణత సాధించాడు. ముందునాకే ఆ విషయాన్ని చెప్పాడు. ఉన్నత చదువు కోసం అతను దిల్లీ వర్సిటీలో చేరాల్సి వచ్చింది. అందుకు అతని తల్లిదండ్రులు ఒప్పుకోలేదు. చాలా కష్టపడి వాళ్లను ఒప్పించాం. ప్రస్తుతం ఆయన డిగ్రీ రెండో ఏడాది చదువుతున్నాడు. అంతే కాదు దీపక్ వాలంటీరుగా కూడా పనిచేస్తున్నాడు. “రామోజీ ఎక్స్?లెన్స్ అవార్డుకు ఎంపికవ్వడం చాలా గర్వంగా ఉంది. ఆందుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. యువత ఒక్క విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. మొత్తం ప్రపంచాన్ని మార్చేయడం ఒక్కరి వల్ల కాదు. తొలుత మీకు నచ్చిన అంశాన్ని ఎంచుకోవాలి. చదువు సమాజాన్ని మార్చగలదని నేను బలంగా నమ్ముతాను. ప్రస్తుతం ఎంతోమంది పేదలు విద్యకు దూరంగా ఉంటున్నారు. మీరు కనీసం ఒక్కరికైనా ‘ఈచ్? వన్?, టీచ్? వన్?’ పద్ధతిలో చేదోడువాదోడుగా నిలవాలి.

# అమెరికా నుండి ఎల్‌పీజీ దిగుమతికి ఒప్పందం...గ్యాస్ సిలిండర్ ధరపై ఎలాంటి ప్రభావం ఉండనుందంటే...

కేంద్రప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అమెరికా నుండి ఎల్‌పీజీని దిగుమతి చేసుకునేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఈమేరకు భారత ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు యూఎస్ ఉత్పత్తిదారులతో ఒప్పందం కుదుర్చుకున్నాయని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి తెలిపారు. “ భారత ప్రజలకు అందుబాటు ధరలో ఎల్‌పీజీని అందించాలనే లక్ష్యంతో ప్రయత్నాలు వేగవంతం చేస్తున్నాం. ఎల్‌పీజీ సరఫరా వనరులను విస్తరించడంలో భాగంగా ఇది కీలక ముందడుగుగా నిలిచింది. ఈ నేపథ్యంలో, మన దేశ పబ్లిక్ సెక్టార్ చమురు సంస్థలు అమెరికాతో ఒక ముఖ్య ఒప్పందాన్ని పూర్తి చేశాయి. ఈ ఒప్పందం ఒక సంవత్సరం పాటు అమల్లో ఉండనుంది. మొత్తం 2.2 %మీూూా% ఎల్‌పీజీని అమెరికా నుంచి దిగుమతి చేసుకోబోతున్నాం. ఇది ప్రస్తుతం మన వార్షిక దిగుమతులలో దాదాపు 10% కి సమానం. యూఎస్ గల్ఫ్ కోస్ట్ నుంచే ఈ ఎల్‌పీజీ భారతదేశానికి రానుంది” అని హర్దీప్ సింగ్ ఎక్స్ ప్లాట్‌ఫామ్‌లో పోస్ట్ చేశారు. భారత మార్కెట్ కోసం అమెరికాతో కుదిరిన ఇది మొదటి నిర్మాణాత్మక, దీర్ఘకాలిక ఒప్పందం. దీనివల్ల యునైటెడ్ స్టేట్స్‌కు ప్రపంచంలోని అతిపెద్ద , వేగంగా ఎదుగుతున్న %ల్రా+% మార్కెట్లలో ఒకటైన భారత మార్కెట్‌కి కొత్త అవకాశాలు తెరుచుకున్నాయని పూరి ‘%శ%’లో చేసిన పోస్ట్‌లో స్పష్టం చేశారు. భారత ప్రజలకు సురక్షితమైన, చవకైన ను అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్లోబల్ మార్కెట్‌లో ఇంధన ధరలు పెరిగినా, భారత వినియోగదారులపై ఆ ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. కి విస్తృతంగా గుర్తింపు పొందిన ప్రపంచ రిఫరెన్స్ పాయింట్ అయిన మౌంట్ బెల్వియు బెంచ్‌మార్క్‌తో, ఈ ఒప్పందం ధర ర్ణయించబడిందని కేంద్రమంత్రి తెలిపారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ మిటెడ్ , భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ హిందూస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ మిటెడ్ బృందాలు ఇటీవల లీడింగ్‌లో ఉన్న ప్రొడ్యూసర్స్‌తో



ఒప్పందం కుదుర్చుకున్నాయని కూడా ఆయన వెల్లడించారు. అంతర్జాతీయంగా ఇంధన ధరలు పెరుగుతున్నందున భారత్‌లోని ప్రజలకు తక్కువ ధరకే ఎల్‌పీజీని అందించడంపై ప్రభుత్వం నిరంతరం దృష్టి సారించిందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ప్రపంచ ధరలు 60 శాతానికి పైగా పెరిగినప్పటికీ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉజ్వల లబ్ధిదారులు సిలిండర్‌కు రూ. 500-550 మాత్రమే చెల్లించేలా వీలుకల్పించారని, వాస్తవ ధర రూ. 1,100 దాటిందని ఆయన పేర్కొన్నారు. దేశ ప్రజలకు నమ్మకమైన , సరసమైన ఇంధన సరఫరాలను అందించేందుకు ప్రభుత్వం చేస్తున్న నిరంతర ప్రయత్నాలను అమెరికా దిగుమతి ఒప్పందం బలోపేతం చేస్తుందని ఆయన తెలిపారుఅమెరికా నుండి ఎల్‌పీజీ దిగుమతి ఒప్పదంతో ఇండియాలో ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గవచ్చని నిపుణులు భావిస్తున్నారు.

# పాఠశాలల ముస్తాబును నిర్వహించాలి

**కార్పొరేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉండాలి**

**ఆత్మవిశ్వాసంతో విద్యార్థులు ముందుకు వెళ్లాలి**

**స్వేచ్ఛాయుత వాతావరణంలో పరీక్షలు రాయాలి**

**సమస్యలను పరిష్కరించడం బాధ్యతగా గుర్తెరగాలి**

**ప్రధానోపాధ్యాయులను ఆదేశించిన జిల్లా కలెక్టర్**





ప్రజాస్వామ్యం న్యూస్/ పార్వతీపురం, మన్యం జిల్లా.. నవంబర్ 18 : విద్యార్థుల ముస్తాబు కార్యక్రమం మాదిరిగా ఇకపై పాఠశాలల ముస్తాబు కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి ప్రధాన ఉపాధ్యాయులను ఆదేశించారు. ప్రతి పాఠశాలలో దీన్ని కచ్చితంగా ఆచరించాలని, పాఠశాల ప్రాంగణంలో చెత్త లేకుండా పరిశుభ్ర వాతావరణం కనిపించాలని అన్నారు. ప్రాంగణంలో పచ్చని మొక్కలు, పూల మొక్కలతో అందంగా, ఆకర్షణీయంగా ఉండాలని సూచించారు. మొక్కల పెంపకం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించి, వాటి సంరక్షణ బాధ్యతలను అప్పగించాలని అన్నారు. వెలవెల బోయిన గోడలను, నాచుతో ఉన్న ప్రదేశాలను శుభ్రపరచి వాటికి సున్నం వేయాలని పేర్కొన్నారు. ప్రతీ తరగతి గదిలోపల చెత్త డబ్బాను ఏర్పాటు చేయాలని, వృధా,అందుబాటులో ఉన్న సామాగ్రితో వాటిని విద్యార్థులే తయారు చేసేలా ప్రోత్సాహించాలని సూచించారు. విద్యార్థులకే కాకుండా ఉపాధ్యాయులకు ముస్తాబు వర్తిస్తుందని, శుభ్రంగా లేకుండా ఉపాధ్యాయులు ఉండరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే పిల్లలు చేతులు కడిగే స్థలం, మరుగుదొడ్లు ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉండాలని, మరుగుదొడ్లను స్ప్రేయర్ల ద్వారా శుభ్రపరచుకునేలా విద్యార్థులకు తెలియజేయాలని అన్నారు. నిధులతో సంబంధం లేకుండా అందుబాటులో ఉన్న వనరులతోనే పాఠశాలను అందంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ వివరించారు. ప్రతీ నెలా క్రీడలు, ఆటలు వంటి పోటీలు జరుగుతాయని, కబడ్డీ, ఇతర క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన క్రీడాకారులకు శిక్షకుల ద్వారా ప్రత్యేక శిక్షణ ఇప్పించి, వారిని అథ్లెటిక్స్ కు పంపడం జరుగుతుందని అన్నారు. అలాగే ప్రతీ శనివారం ఆనందలహరి పేరుతో పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, కావున ఔత్సాహిక రచయితలు, కవులను ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను తీర్చిదిద్దాలని, ఆ దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రధాన ఉపాధ్యాయులను ఆదేశించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల సమావేశ మందిరంలో ప్రధాన ఉపాధ్యాయులతో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఉపాధ్యాయులు విధులు నిర్వహించే పాఠశాలను తమ స్వంత పాఠశాలగా భావించి, బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. పాఠశాలలోని సమస్యలను మీ స్థాయిలోనే పరిష్క రించు కునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. పాఠశాలల వాతావరణాన్ని పూర్తిగా మార్చాలని, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, స్వేచ్ఛను పెంపొందించాలని అన్నారు. పిల్లల ఆరోగ్యంతో పాటు దంత సంరక్షణ కూడా ముఖ్యమని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫిట్ గా ఉండి, ఉతికిన యూనిఫారాలను విద్యార్థులు ధరించేలా చూడాలని తెలిపారు. ముస్తాబు కార్యక్రమాన్ని కఠినంగా అమలుచేయాలని, విద్యార్థులు స్వేచ్ఛాయుత వాతావరణంలో పరీక్షలు రాసేలా వారికి అవగాహన కల్పించాలని తేల్చిచెప్పారు. అనంతరం ముస్తాబు పోస్టరును కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి విడుదల చేశారు. జిల్లా విద్యా శాఖాధికారి బి.రాజ్ కుమార్ మాట్లాడుతూ అపార్ ఐడీ చేయిస్తున్నామని, అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు శత శాతం హాజరు ఉండేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. మండల విద్యా శాఖాధికారులు వారి పరిధిలోని పాఠశాలలను ఎప్పటికప్పుడు తనిఖీలు చేపడుతున్నారని, ప్రతీ శనివారం ఆనందలహరితో పాటు యోగాను చేయిస్తున్నామని అన్నారు. ఆఖరు పీరియడ్ లో క్రీడలు, ఆటలు ఆడిస్తున్నామని, పిల్లలకు ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ముస్తాబు కచ్చితంగా అమలు చేస్తున్నామని, ప్రతీ మూడు మాసాలకు బ్యాటరీ టెస్టులు చేయించి, వయసుకు తగిన బరువు, ఎత్తు, చాతి వంటి ఆరోగ్య వివరాలను నమోదు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి ఎం. శ్యామల, జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి ఎ.విజయశాంతి, సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయకర్త ఆర్.తేజేశ్వర రావు, ఉప విద్యా శాఖాధికారులు, మండల విద్యా శాఖాధికారులు, పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ పై అవగాహన రోగ క్రిమినాశక మందుల వినియోగంలో మార్గదర్శకాలు అనుసరించాలి : డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కరరావు

ప్రజాస్వామ్యం న్యూస్/ పార్వతీపురం, మన్యం జిల్లా.. నవంబర్18: యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) యాంటీ బయోటిక్స్ మందులకు స్పందించకుండా వాటి సామర్థ్యాన్ని నిర్వీర్యం చేస్తూ, అంటువ్యాధుల చికిత్సను మరింత కష్టతరం చేస్తున్నదని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు పేర్కొన్నారు. వరల్డ్ యాంటీ మైక్రోబియల్ అవగాహన వారోత్సవం సందర్భంగా ఆరోగ్య కార్యాలయ ప్రాంగణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్యశాఖ అధికారులు,సిబ్బందితో డిఎమ్.హెచ్ఓ పాల్గొని ఏఎంఆర్ పై అవగాహన కల్పించి తగు సూచనలు చేశారు. సరైన సూచనలు,నిర్దేశించిన ప్రమాణాలు పాటించకుండా ఇష్టానుసారం యాంటీబయాటిక్స్ వాడకం వల్ల రోగకారక సూక్ష్మజీవులపై ఆ మందుల ప్రభావం క్రమేణా తగ్గి నిష్ఫలమౌతాయని అన్నారు.ఇలా కొనసాగితే రోగుల ఆరోగ్య భద్రతకు గణనీయమైన ముప్పు వాటిల్లుతుందని ఈ సవాలును ఎదుర్కోవాల్సిన ఆవశ్యకత ఉందని తెలియజేశారు.యాంటీ బయోటిక్స్ వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని, అందరూ భాగస్వాములు కావాలన్నారు. నిర్దేశించిన మార్గదర్శకాలు పాటించకుండా,ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఒక స్థాయి మించి యాంటీ బయోటిక్స్ వాడకంపై నియంత్రణ ఉండాలన్నారు .అనంతరం ఏఎమ్ఆర్ కు సంబంధించి వర్తమానాన్ని కాపాడు కోండి - భవిష్యత్తుని భద్రపర్చుకోండి స్లోగన్స్ నినదించారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డా వై. విజయ్ మోహన్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. విజయపార్వతి,ప్రోగ్రాం అధికారులు డా టి. జగన్మోహనరావు,డా.రఘుకుమార్,డా.కౌశిక్,వై.మణి, సూపరింటెండెంట్ కామేశ్వరరావు,సిబ్బంది పాల్గొన్నారు.




# ఆదర్శ సోలార్ గ్రామం గా బొద్దాం ఆమోదం

**- కోటిరూపాయల వ్యయం తో నెడ్కాప్ ద్వారా అభివృద్ధి**

**జిల్లా స్థాయి కమిటీ లో కలెక్టర్ -**

**ఎస్ రాంసుందర్ రెడ్డి.**







ప్రజాస్వామ్యం న్యూస్ - విజయనగరం: జిల్లా లో సోలార్ యూనిట్లు స్థాపన లక్ష్యాలు సకాలం లో సాధించాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి అన్నారు. ప్రధానమంత్రి సూర్యాఘర్ పథకం అమలు పై జిల్లా స్థాయి కమిటీ సమావేశం కలెక్టరేట్ లో జరిగింది. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోలార్ విద్యుత్ స్థాపన చేసిన తదుపరి మనం సాధారణ విద్యుత్ తో సమాంతరంగా సోలార్ విద్యుత్ వినియోగించుట వలన సోలార్ ద్వారా పొందిన విద్యుత్ తో తిరిగి ఆదాయం పొందవచ్చని అన్నారు. గ్రామస్థాయి లో సోలార్ విద్యుత్ వినియోగం పెరిగేందుకు జిల్లా లో 5వేల మంది జనాభా ఉన్న 6 గ్రామాలను ప్రయోగాత్మకంగా తీసుకుని వాటిలో ప్రజా ప్రయోజనార్థం ఎక్కువ సోలార్ పానన్లు అమర్చిన బొద్దాం గ్రామాన్ని ఆదర్శ సోలార్ గ్రామంగా కమిటీ గుర్తించిందని అన్నారు. నెడ్కాప్ ద్వారా సమగ్ర నివేదిక అందినతదుపరి కోటిరూపాయల వ్యయంతో ఉచితం గా సోలార్ విద్యుత్ వ్యవస్థను ఏర్పాటుచేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి మండలానికి 10 గ్రామాలను ఎంపికచేసుకుని విద్యుత్ శాఖ, పంచాయతీ శాఖ సోలార్ విద్యుత్ వినియోగం అందువలన కలిగే ప్రయోజనం ప్రజలకు చేరవేసేందుకు ఇంటింటికీ వెళ్లి వివరించాలని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 3307 సోలార్ యూనిట్లు అమర్చడం జరిగిందని అదేవిధంగా మొదటి విడత గా 19814 ఎస్ సి/ ఎస్ టి గృహాల పై విద్యుత్ శాఖ అమర్చిన సోలార్ పానళ్లకు అడుగుకు రూపాయి చొప్పున రెండువందల అడుగుల పానళ్లకు నెలకు రెండువందల రూపాయలు అద్దెరూపం లో చెల్లిస్తారని సూపరిటెండెంట్ ఇంజనీర్ లక్ష్మణ రావు కమిటీకు వివరించారు . బ్యాంకర్లు నిర్ణీత సమయం లో లబ్ధిదారులకు రుణాలు అందించాలని కలెక్టర్ కోరారు .ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు , జిల్లా పరిషత్ సి.ఈ.ఓ సత్య నారాయణ, డి పి ఓ మల్లికార్జున రావు,బాంక్ అధికారులు, హౌసింగ్ అధికారులు, సోలార్ విద్యుత్ వెం డర్స్, ఏ.డి లు, ఏ.ఈ లు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాలను సకాలంలో సాధించాలి

**జిల్లా కలెక్టర్ - ఎస్.రాంసుందర్ రెడ్డి**

ప్రజాస్వామ్యం న్యూస్ - విజయనగరం:జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి మంగళవారం కలెక్టరేట్లో జిల్లా అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలైన భూసేకరణ, ప్రాజెక్టులు, జాతీయ రహదారులు, రైల్వే లైన్లు, ఎంఎస్ఎంఇ పార్కులు పరిశ్రమల అభివృద్ధిపై కలెక్టర్ సమీక్షిస్తూ సకాలంలో లక్ష్యాలను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూసేకరణ, అలినేషన్, కొనసాగుతున్న ప్రధాన ప్రాజెక్టులు, ఎన్హెచ్%-%130 సిడి, రైల్వే లైన్ల పనులు, ఎంఎస్ఎంఈ పార్కులు, ఏపీఐఐసీ పరిశ్రమల విస్తరణ వంటి విభాగాల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా పనులకు స్పష్టమైన లక్ష్యాలు ఉండాలని, వాటిని నిర్దేశించిన గడువులలో పూర్తి చేయాలని ఆదేశించారు. భూసేకరణ కేసులపై అధికారులు పూర్తిస్థాయి డేటాను సిద్ధం చేయాలని, ప్రజాభ్యంతరాలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సూచించారు.ఎన్హెచ్%-%130 సిడి, రోడ్డు ప్రాజెక్టులు పనులు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం జరగాలని ఆలస్యానికి కారణాలు గుర్తించి పరిష్కరించాలని ఆదేశించారు. రైల్వే మూడవ, నాలుగవ లైన్లలో భూసేకరణ వేగవంతం చేయాలన్నారు. ఎంఎస్ఎంఈ పార్కులు ఏపీఐఐసీజిల్లాలో పరిశ్రమల అభివృద్ధి కోసం కేటాయించిన స్థలాల పురోగతిని పరిశీలించి,పెట్టుబడిదారులతో సమన్వయం పెంచి కొత్త యూనిట్లు త్వరగా స్థాపించేందుకు అవకాశాలు కల్పించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జెసి సేధు మాధవన్, ఆర్డిఒ లు డి. కీర్తి, రామ్మోహన్ రావు, ప్రమీల గాంధీ, భూసేకరణ అధికారులు, ఏపీఐఐసీ, పరిశ్రమల శాఖల ప్రతినిధులు పలువురు తాసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



# జడ్పీ సీఈవో ఆకస్మిక తనిఖీలు

**- పారిశుద్ధ్య పనులు పరిశీలన**



ప్రజాస్వామ్యం న్యూస్ - గజపతినగరం:

జిల్లా పరిషత్ కార్యనిర్వాహక అధికారి (సీఈవో) బి. సత్యనారాయణ మంగళవారం మండలంలోని గుడివాడ, మరుపల్లి గ్రామాల్లో పారిశుధ్య పనులపై ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ముందుగా ఆయన గుడివాడ గ్రామంలో చేపడుతున్న పారిశుధ్య పనులను పరిశీలించి ,అనంతరం చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు. గుడివాడలో ఐవిఆర్ఎస్ కాల్స్ ను కూడా తనిఖీ చేశారు.మరుపల్లి లో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన తర్వాత సచివాలయం సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి. కళ్యాణి, డిప్యూటీ ఎంపీడీవో జనార్దన్ రావు, కార్యదర్శి మంత్రి రమణ తదితరులు పాల్గొన్నారు.

## 28న ఉద్యోగుల, విశ్రాంత ఉద్యోగుల గ్రీవెన్స్

**జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి**



ప్రజాస్వామ్యం న్యూస్/ పార్వతీపురం, మన్యం జిల్లా..నవంబర్ 18 : ఈ నెల 28వ తేదీ శుక్రవారం ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల కొరకు ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. నవంబర్ 28వ తేదీన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం 11.00 గం.లకు గ్రీవెన్స్ ప్రారంభమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొంటారని, ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు ( రిటైర్డ్ ) ఇందులో పాల్గొని తమ సమస్యలను ఈ గ్రీవెన్స్లో దరఖాస్తులను అందజేయవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

## నేడు అన్నదాత సుఖీభవ నిధులు విడుదల

**జిల్లాలో 1,22,260 మంది రైతులకు వర్తింపు**

**జిల్లావ్యాప్తంగా రూ.83.87 కోట్లు రైతుల ఖాతాల్లో జమ**

**జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి**



ప్రజాస్వామ్యం న్యూస్/ పార్వతీపురం, మన్యం జిల్లా..నవంబర్ 18 : అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ పథకం కింద జిల్లావ్యాప్తంగా రూ.83.87 కోట్ల నిధులు 1,22,260 మంది రైతుల ఖాతాల్లో నేడు జమ కానున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. పాలకొండ నియోజక వర్గంలో రూ. 22.75 కోట్లు, కురుపాం నియోజక వర్గంలో రూ. 26.94 కోట్లు, పార్వతీపురం నియోజక వర్గంలో 17.20 కోట్లు, సాలూరు నియోజక వర్గంలో రూ.16.98 కోట్లు వెరసి మొత్తం: రూ. 83.87 కోట్లు నిధులు విడుదల కానున్నట్లు తెలిపారు. రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పాచిపెంట మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు ఆవరణలో జరిగే కార్యక్రమంలో పాల్గొని నిధులు విడుదల చేస్తారని అన్నారు. సాలూరు నియోజక వర్గంలోని ఏఎంసి ప్రాంగణంలో, పార్వతీపురం నియోజక వర్గంలోని అడ్డపుశిలలో, పాలకొండ నియోజక వర్గంలోని వీరఘట్టం ఏఎంసి ప్రాంగణంలో జరిగే అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు పాల్గొని నిధులు విడుదల చేస్తారని కలెక్టర్ తెలిపారు.

## చేపల పెంపకం ద్వారా అధిక ఆదాయం: మంత్రి సంధ్యారాణి



ప్రజాస్వామ్యం న్యూస్/ పార్వతీపురం, మన్యం జిల్లా..నవంబర్ 18:

మంగళవారం ఉదయం రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణితో కలిసి పార్వతీపురం సబ్ కలెక్టర్ ఆర్ .వైశాలి ఈరోజు రూ. 3.96 లక్షల విలువైన చేపల పిల్లలను, ఇతర విత్తనాల నిల్వను వెంగళరాయ సాగర్ లోకి విడిచిపెట్టారు. రిజర్వాయర్ వద్ద కమిటీ సభ్యులతో చేపల పెంపకం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు 'అన్నదాత సుఖీభవ' - పీఎం కిసాన్' పథకం కింద రెండో విడత నిధులు విడుదల

**- రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు గుమ్మిడి సంధ్యారాణి**



ప్రజాస్వామ్యం న్యూస్/ ?పార్వతీపురం, మన్యం జిల్లా..నవంబర్ 18: ఆంధ్రప్రదేశ్లోని రైతులకు శుభవార్త ప్రతిష్ఠాత్మకమైన 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకం కింద రెండో విడత పెట్టుబడి సాయం నిధులను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు గుమ్మిడి సంధ్యారాణి నవంబర్ 19, 2025, బుధవారం మధ్యాహ్నం 02.00 గంటలకు పాచిపెంట మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ ఆవరణలో నిధులు విడుదల చేయడం జరుగుతుందని, అర్హులైన రైతులకు వారి వ్యక్తి గత ఖాతాలో డబ్బులు జమ అవుతాయని మంత్రివర్యులు పేర్కొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాస్వామ్యం న్యూస్ - గజపతినగరం:

స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ లో బుధవారం అత్యవసర పనుల నిర్వహణ నిమిత్తం ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు గజపతినగరం మండలంలోని పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు బొబ్బిలి కార్యనిర్వాక ఇంజనీర్ బి. రఘు మంగళవారం తెలిపారు. ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

## జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి

**మెజిస్ట్రేట్ - ఏ.విజయ రాజ్ కుమార్**



ప్రజాస్వామ్యం న్యూస్ - గజపతినగరం:

వచ్చే నెల 13వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని స్థానిక ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ. విజయ్ రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కోర్ట్ ప్రాంగణంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దీర్ఘకాలికంగా పరిష్కారం కానీ కేసులను, ఈ లోక్ అదాలత్ లో పరిష్కారమయ్యేలా న్యాయవాదులు తమ వంతు ప్రయత్నం చేయాలని సూచించారు. కక్షిదారులకు రాజీయే రాజమార్గం అని తెలియ చెప్పాలని అన్నారు . ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఉప్పలపాటి రమేష్ రాజు, గండి విద్యాసాగర్ , లక్ష్మణరావు, సాయి ,శేఖర్ ,రాంబాబు, శీరవాసు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యం
PRAJASWAMYAM TELUGU DAILY (ANDHRA & TELANGANA)



## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన శిక్షలు తప్పవు

### జిల్లా ఎస్పీ - ఏ.ఆర్.దామోదర్



ప్రజాస్వామ్యం న్యూస్ గజపతినగరం/ బొండపల్లి:
బొండపల్లి పోలీసు స్టేషను పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న గంట్యాడ మండలం కొర్లాం గ్రామానికి చెందిన బి.హేమంత్ , విజయనగరం పట్టణానికి చెందిన అడపాక సాయి లకు గజపతినగరం అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ.విజయ రాజ్ కుమార్ ఏడు రోజుల జైలు శిక్ష విధించినట్లు జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ మంగళవారం విలేకరులకు తెలియజేశారు. ఎస్సై యు.మహేష్ అందించిన వివరాల ప్రకారం ఆయన ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది నవంబరు 18న గొట్లాం బైపాస్ రోడ్డులో వాహన తనిఖీలు చేపట్టగా కొర్లాం గ్రామం, గంట్యాడ మండలంకు చెందిన బి. హేమంత్, విజయనగరం పట్టణంకు చెందిన అడపాక సాయిలు మద్యం సేవించి మోటారు సైకిళ్లు నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డారని తెలియజేశారు. పోలీసులు డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేయగా, ఆ ఇద్దరు వాహన దారులు మద్యం సేవించి ఉన్నట్లుగా నిర్ధారణ కావడంతో వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్.ఐ యు.మహేష్ తెలియజేశారు . మద్యం సేవించి వాహనం నడుపుతున్న వ్యక్తులను బొండపల్లి పోలీసులు నవంబరు 18న అడిషనల్ జ్యుడిషియల్ ఫష్టు క్లాస్ మెజిస్ట్రేట్, గజపతినగరం ఎదుట హాజరు పరిచారని ఎస్.ఐ యు.మహేష్ చెప్పారు. మద్యం సేవించి వాహనం నడుపుతున్న వ్యక్తులకు అడిషినల్ జ్యుడిషియల్ ఫష్టు క్లాస్ మెజిస్ట్రేట్ ఏ.విజయ్ రాజ్ కుమార్ 7 రోజుల జైలుశిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ ఎ. ఆర్. దామోదర్ తెలిపారు.మద్యం సేవించి వాహనాలను నడిపి ప్రమాదాలకు , ఎదుటి వ్యక్తుల మరణాలకు కారణమవుతున్నందున ఈ తరహా నేరాన్ని తీవ్రంగా పరిగణించి, నిందితులకు జైలుశిక్ష విధించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే వారికి కఠిన శిక్షలు తప్పవని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ హెచ్చరించారు. వాహన తనిఖీలలో ఎస్.ఐ యు.మహేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేజీబీవీ హై స్కూల్లో ఆకస్మిక తనిఖీ

### విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే గంటా





ప్రజాస్వామ్యం న్యూస్ ఆనందపురం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం కేజీబీవీ హైస్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినిలకు అందిస్తున్న భోజనం నాణ్యత గురించి ఆరా తీశారు. భోజన పదార్థాలను పరిశీలించడమే కాకుండా విద్యార్థినిలతో కలిసి భోజనం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన పదార్థాలతో భోజనం వడ్డిస్తున్నారా లేదా అని విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. హైస్కూల్ లో తరగతి గదులు.. డైనింగ్ హాల్.. ఇతర సదుపాయాలు చూశారు. స్థానిక నాయకుడు ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ స్వచ్ఛందంగా హైస్కూల్ కు అవసరమైన అన్ని మౌలిక సౌకర్యాలను కల్పిస్తున్నారని టీచర్లు ఎమ్మెల్యేకు తెలిపారు. హైస్కూల్ లో ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకు రావాలని ఎమ్మెల్యే అన్నారు.

## అభివృద్ధి పథంలో భాగంగా

### బోర్ వెల్ ను ప్రారంభించిన గంటా నూకరాజు



ప్రజాస్వామ్యం న్యూస్ భీమునిపట్నం ప్రజలకు అవసరమైన మౌళిక వసతుల కల్పన, అభివృద్ధిలో భీమిలి జోన్ 3వ డివిజన్ ముందువరసలో ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రోద్బలంతో 3వ డివిజన్ అప్పికొండ వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన బోర్ వెల్ ను గంటా నూకరాజు చేతులమీదుగా ప్రారంభించారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రెండవసారి భీమిలి నుండి గెలిచిన తర్వాత స్థానిక ప్రజలకు అబద్రతా భావం పోయిందని అన్నారు. అదేవిదంగా భీమిలి జోన్ 3వ వార్డులో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ సహకారంతో బోయవీధిలో పైలెట్ వాటర్ స్కీమ్, సామాజిక భవనం ప్రహరీ నిర్మాణం, కస్తూరిభా గాంధీ పాఠశాల రోడ్డు నిర్మాణం వంటివి ఎన్నో ఉన్నాయని అన్నారు. మన ప్రియతమ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రొద్బలంతో ఇంకా మంచి అభివృద్ధిని భీమిలి ప్రజలు చూస్తారని గంటా నూకరాజు ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సంకురుభుక్త జోగారావు, అప్పికొండ నూకరాజు, అప్పికొండ నర్సింగరావు, కొక్కిరి అప్పన్న, జలగడుగుల మురళి తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశం కొరకు స్పాట్ అడ్మిషన్ లు ప్రారంభం

ప్రజాస్వామ్యం న్యూస్ తగరపువలస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ కోర్సుల్లో ప్రవేశం కోసం స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. శ్రీవాణి తెలిపారు. ఈ అవకాశం ఈ నెల 28 వరకు ఉంటుందని చెప్పారు. డిగ్రీ ప్రవేశాల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులకు ఇది మంచి అవకాశం అని ప్రస్తుతం కళాశాలలో కొద్దిపాటి సీట్లు మాత్రమే మిగిలి ఉండటంతో ఆసక్తి ఉన్న వారు త్వరితగతిన దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. బీఎస్సీ హానర్స్ మ్యాథమెటిక్స్, జువాలజీ, కెమిస్ట్రీ, బోటనీ, కంప్యూటర్ సైన్స్, అలాగే బీఏ హానర్స్ హిస్టరీ, బీకాం హానర్స్ కంప్యూటర్ అప్లికేషన్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని మరిన్ని వివరాలకు బి. సీతన్నాయుడు (897883125) మరియు ఎ. విజయలక్ష్మీ (8522975829) నెంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు.

## అయ్యప్ప స్వామి అంబలం పూజలో సిరమ్మ



ప్రజాస్వామ్యం న్యూస్ భీమిలి నియోజకవర్గం లోని 6 వార్డు ప్రతినిధి పోతిన ప్రసాద్ (గురు స్వామి)ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబలం పూజ ఆహ్వానం మేరకు ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు పిమ్మట అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడ గురు స్వామి ఆశీర్వాదం పొందారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు,చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# జీవీఎంసీ కార్మికులకు వస్త్రాల పంపిణీ.

**పారిశుద్ధ్యకార్మికుల సేవలు వెలకట్టలేనివి**

**జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు కార్పొరేటర్ మొల్లి హేమలత.**

మధురవాడ: ప్రజాస్వామ్యం న్యూస్ నవంబర్ 18
జీవీఎంసీ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు,5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత కొనియాడారు. నగర పరిశుభ్రత కోసం వారు పడుతున్న కష్టం అసాధారణమైనదని ఆమె పేర్కొన్నారు. మంగళవారం, జీవీఎంసీ 5వ వార్డ్ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు జీవీఎంసీ అందించిన వస్త్రాల పంపిణీ కార్యక్రమాన్ని మధురవాడ స్వతంత్రనగర్ వార్డు కార్యాలయంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ హేమలత కార్మికులకు వస్త్రాలను అందజేశారు.ఈసందర్భంగా మహిళా కార్మికులకు 3 చీరలు, 3బ్లౌజ్‌లు మరియు పురుష కార్మికులకు3 యూనిఫారాలు, 3టవల్స్ చొప్పున పంపిణీచేశారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మొల్లి హేమలత మాట్లాడుతూ.. జీవీఎంసీ కార్మికులు మరింత ఉత్సాహంగా తమ సేవలను అందించేందుకు ఈ వస్త్రాలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు మొల్లి లక్ష్మణరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ కాకర శ్రీనివాస్, వార్డ్అధ్యక్షులు నాగోతి సత్యనారాయణ, ఈగల రవికుమార్,ఎంద అప్పారావు,



జోగేశ్వర పాత్రో, కొత్తల శ్రీనివాసరావు, వలమూరి శ్రీనివాస రావు, గురయ్యా రెడ్డి,సుబ్బరాజు,సకల ప్రసాద్,రాగతి రాజు టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుట్రేల మారేమ్మ దేవస్థానం పాలక మండలి ప్రమాణ స్వీకారం మహోత్సవం

విస్సన్నపేట ప్రజాస్వామ్యం న్యూస్ అక్టోబర్ 18 విస్సన్నపేట మండలం పుట్రేల మారేమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ గా తెర్ల శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం మహోత్సవంచైర్మన్ తెర్ల శ్రీనివాసరావు , పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారాన్ని దేవస్థానం ఈవో దుర్గాప్రసాద్, గన్నవరం గ్రూప్ దేవస్థానాల ఇన్స్పెక్టర్ కె వి అనురాధ నిర్వహించారుఈరోజు నుంచి వీరు 2 సంవత్సరాలు పాటు పదవీకాలంలో ఉంటారుపాలక మండలి సభ్యులకు నియామక పత్రాలను అందజేసిన ఎండోమెంట్ అధికారులు అనంతరం చైర్మన్ సీట్లో కూర్చొని ఫైల్ పై సంతకం చేసి చైర్మన్ బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఎన్నారై వల్లభనేని గిరిబాబు సీనియర్ నాయకులు గొట్టేటి సుబ్రహ్మణ్యం (బుడ్డయ్య) మండల పార్టీ అధ్యక్షులు



రాయల సుబ్బారావు పాల్గొన్నారు..పాలకమండలి సభ్యులు మర్సకట్ల మణి కన్నెల్లి వెంకటలక్ష్మి గార్లపాటి నాగమణి జోన్నాడ స్వర్ణలత చల్లా శ్రీనివాసులు డోక్కు స్వామి బందారు ఉదయ్ కుమార్ కంభం మెట్టు శేషగిరిరావుదొడ్డా వెంకటేశ్వర



రెడ్డి కావిటి వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీలో వివిధ హోదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు కూటమి నాయకులు మరియు రాయల కాపు సంఘం అధ్యక్షులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే సుజనా చొరవతో బడి బాట పట్టిన పేద విద్యార్థులు

(ప్రజాస్వామ్యం): ఎన్టీఆర్ జిల్లా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 18/11/25నగరంలోని ప్రజలకు సమస్యలు వస్తే కార్పొరేటర్ ను,రాజకీయ పార్టీ నాయకులను ఎమ్మెల్యే ను కానీ ఆశ్రయించాల్సి ఉంటుంది. వారిని కలిసి పిఫార్సు లేఖ కానీ, సంబందిత అధికారులకు ఫోన్ చేయించడమో చెయ్యాలి. మరి ఇవన్నీ తెలియని నిరుపేదలకు పనులు అవ్వాలంటే గగనమే.. వారి సమస్య తీరాలంటే ఆసాధ్యమే.. మరి అలాంటి అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి. ఒక సీనియర్ జర్నలిస్ట్ ఫోన్ కాల్ తో ఒక పేదింటి చిన్నారుల పని మొత్తం వాళ్లు ఇంట్లోనుంచి బయటకు రాకుండానే కొన్ని గంటల్లోనే పూర్తయి ఇద్దరు చిన్నారులు బడి బాట పట్టేందుకు తోడ్పడింది. వివరాల్లోకి వెళితే ....ఏలూరు కు చెందిన షేక్ నాజర్ , రమీజా దంపతులు తన ఇద్దరు పిల్లలతో కలిసి కొద్ది నెలల క్రితం జీవనోపాధి నిమిత్తం విజయవాడ వచ్చి కంసాలి పేటలో నివాసం ఉంటున్నారు. వారి కుమార్తె షేక్ సుహానా (9) మూడో తరగతి , కుమారుడు షేక్ జాను (10) 5వ తరగతి చదువుతున్నారు. ఏలూరు నుంచి వచ్చిన ఈ ఇరువురికీ టీసీ లేని కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చుకోలేదు. నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో కనీసం వారికి మొబైల్ ఫోన్ సౌకర్యం కూడా లేదు. విద్యా సంవత్సరం మధ్యలో లని ఒకరు, టీ సీ లేదని మరొకరు... ఇలా ప్రతి స్కూల్ లోను నిబంధనలు, ఆంక్షలు పేరుతో పాఠశాలల్లో చేర్చుకోలేదు. పేదవారు కావడంతో ప్రైవేటు స్కూల్ లో చదివించే స్తోమత లేక పోవడంతో వారు ఇంటి వద్దే తిరుగుతున్నారు. కొద్ది రోజులుగా ఇది గమనించిన అదే ప్రాంతంలోని ఒక జర్నలిస్ట్ వారి తల్లిదండ్రులతో మాట్లాడి విషయం తెలుసుకున్నాడు. వారి సమస్యను కార్పొరేషన్, సర్వశిక్షా అభియాన్ అధికారులకు, విద్యా శాఖ వారికి తెలియ పరచినా ఎవరూ పట్టించుకోలేదు. సదరు జర్నలిస్టు ఈ విషయాన్నిసీనియర్ పాత్రికేయులు అంకబాబు కు తెలిపాడు. ఆయన విషయాన్ని పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయ కార్యదర్శి పత్రిపాటి శ్రీధర్ కు తెలియ చేశారు. శ్రీధర్ వెంటనే ఆ ప్రాంతానికి చెందిన సుజనా మిత్ర కోఆర్డినేటర్ ను పంపి వివరాలు రప్పించారు. విషయాన్ని ఎమ్మెల్యే సుజనా కు చెప్పడంతో ఆయన కలెక్టర్ తో మాట్లాడి ఇద్దరు చిన్నారులకు అడ్మిషన్ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి శ్రీధర్ కలెక్టర్ తో సంప్రదించపులు జరపడంతో ఇద్దరు చిన్నారులకు అడ్మిషన్ లు ఇప్పించారు. పాతబస్తీ వించిపేట మహమద్ ఆలీపురం నగరపాలక సంస్థ పాఠశాలలో షేక్ జాను ను ఐదవ తరగతిలోను, అతని సోదరి సుహానా ను 3 వ తరగతి లోను చేర్చుకున్నారు. సుజనా కార్యాలయ సిబ్బంది , సుజనా మిత్రా కోఆర్డినేటర్ నజియా భాను తో కలిసి తల్లితండ్రులకు అవగాహన కల్పించి వించిపేటలోని విఎంసి ఉర్దూమోడల్ ప్రైమరీ స్కూల్ లో చేర్పించారు.. ఎమ్మెల్యే సుజనా చౌదరి, విద్యాశాఖ అధికారుల ఆదేశాలతో విద్యార్థులు ఇద్దరినీ తమ



పాఠశాలలో చేర్చుకున్నామని ప్రిన్సిపల్ అమీనాభి, సెకండ్ గ్రేడ్ టీచర్ హఫీజ్ తెలిపారు. వారికి ఎక్కడ చేర్చాలి ఎలా చేర్చాలి అనే అంశంలో తల్లిదండ్రులకు సరైన అవగాహన లేకపోవడంతో టీ సీ కూడా తీసుకోలేక పోయారన్నారు.. త్వరితగతిని స్పందించి విద్యార్థులను పాఠశాలకు చేర్చేల కృషిచేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు, ఆయన కార్యాలయ కార్యదర్శి శ్రీధర్ కు , సిబ్బందికి విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ మొత్తం విషయాన్ని సదరు జర్నలిస్టు ట్విట్టర్ లో పోస్టు చేయడంతో పాటు ఎమ్మెల్యే సుజనా చౌదరి, వారి కార్యాలయం పేద పిల్లలకు అందించిన సహకారాన్ని కొనియాడారు.ఎమ్మెల్యే సుజనా చొరవతో బడి బాట పట్టిన పేద విద్యార్థులు... ఎమ్మెల్యే సుజనా కు, కార్యాలయ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థుల తల్లిదండ్రులు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నశాముక్త భారత్ అభియాన్ పై అవగాహన

నేడుప్రజాస్వామ్యం న్యూస్ తగరపువలస ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో మంగళవారం నశాముక్త భారత్ అభియాన్ ప్రారంభమైన ఆగస్టు 15 2020 నుండి ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నవంబర్ 18 2025 నా కళాశాలలో నషాముక్తి భారత అభియాన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి శ్రీవాణి మాట్లాడుతూ యువత నేడు మత్తుపదార్థాల వాడటానికి బానిసై తమ అమూల్యమైన జీవితాన్ని భవితను కోల్పోతున్నారని అన్నారు ఈ మత్తు పదార్థాలైన గంజాయి ధూమపానం మద్యం సేవించడం వంటివి మానుకోవాలని విద్యార్థులు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక అధ్యాపకేతర విద్యార్థులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు జరిగింది. ప్రతిజ్ఞలో భాగంగా సమాజం కుటుంబం స్నేహితులు మరియు మేము డ్రగ్స్ ఎట్టి పరిస్థితుల్లో ముట్టుకోమని డ్రగ్స్ హానికరమని అన్ని విధాల జీవితాలను నాశనం చేస్తుందని డ్రగ్స్ ని నివారించడానికి మేము ముందుంటామని మార్పు మానుండే మొదలుపెడతామని విద్యార్థులందరూ ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు కొండపేట పరిసర ప్రాంతంలో ర్యాలీ నిర్వహించారు మరియు పోస్టర్లు




ప్రదర్శించారు అదేవిధంగా కళాశాలలో నషాముక్తి భారత అభ్యాన్ పై పోస్టర్లను తయారుచేసి నోటీసు బోర్డులో ఉంచారు ఈ కార్యక్రమంలో డాక్టర్ పి స్వర్ణలత బి సీత నాయుడు ఏ విజయలక్ష్మి డాక్టర్ బి సుదంక్ష ప్రభాకర్ పాల్గొన్నారు

## ఉక్కు ఉద్యోగులపై సీఎం చంద్రబాబు

## చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డ బింగి హరి కిరణ్ రెడ్డి

ప్రజాస్వామ్యం న్యూస్ భీమునిపట్నం విశాఖ
ఉక్కు కర్మాగారం లో పనిచేసే ఉద్యోగులు దండగ అని చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై వైసీపీ విశాఖ జిల్లా అధికార ప్రతినిధి బింగి హరికిరణ్ రెడ్డి మండిపడ్డారు.విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో సీఎం చంద్రబాబు వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా తప్పు పట్టారు ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బింగి హరికిరణ్ రెడ్డి మాట్లాడుతూ,ఎన్నికల ముందు విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయబోమని చంద్రబాబు చెప్పిన మాటలు గుర్తుచేశారు.ఇప్పుడు అధికారం లోకి రావడంతో ఉద్యోగులు, కార్మికులపై అతను చేసిన వ్యాఖ్యలు బాధాకరమని అన్నారు.పనిచేయని వారికి జీతాలు ఎందుకు ఇవ్వాలి అన్న వ్యాఖ్యలు, ఉక్కు కర్మాగారానికి సంబంధించిన ఉద్యమాన్ని చిన్న బుచ్చే విధంగా ఉన్నాయి
అని అంతేకాక, చంద్రబాబు అమరావతికి లక్షల కోట్ల రూపాయలు వెచ్చిస్తే కూడా పూర్తి కాలేని రాజధానిని తెల్లఏనుగగా మిడిసి పడతారని హరి కిరణ్ రెడ్డి వ్యాఖ్యానించారు.విశాఖ ఉక్కు భూములపై కుట్ర జరగుతోందని, కేంద్రం ఇచ్చిన 12,000 కోట్ల రూపాయల ప్యాకేజీ ఎంత విధంగా వినియోగించారో చంద్రబాబు ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఉందని ప్రశ్నించారు.గత ఆర్థిక సంవత్సరంలో విశాఖ ఉక్కు ఉత్పాదన ప్రతి ఉద్యోగికి సగటున 785 టన్నులు ఉంటే, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఉత్పత్తి సగటు కేవలం 629 టన్నులే అని సొంత గనులు లేకుండా విశాఖ ఉక్కు కర్మాగారం నష్టంలో పడుతుందంటూ చేసిన వ్యాఖ్యలు చేయడం వారి చేతకానితనానికి నిదర్శనం గా భావించాలన్నారు .ప్రైవేట్ స్టీల్ ప్లాంట్లకు గనులు కేటాయించడం లో చూపిన ఆసక్తి విశాఖ ఉక్కు కర్మాగారం సంరక్షణను ప్రభావితం చేస్తుందని తక్షణమే అతని వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని బింగి హరి కిరణ్ రెడ్డి డిమాండ్ చేశారు



## ఈ ఎద్దు ఒక రైతును లక్షాధికారిని చేసింది.. రూ.50 లక్షల ఫార్చ్యూనర్‌ను గెలుచుకుంది

మీరు బాలు హజారే ఇంటికి వచ్చినప్పుడు మీరు మొదట గమనించేది ఎద్దుల వైభవం. అతని వద్ద మొత్తం తొమ్మిది ఎద్దులు ఉన్నాయి. వాటన్నింటినీ కుటుంబంలా చూసుకుంటారు. ప్రతి ఎద్దుకు దాని స్వంత ప్రత్యేక ఆహారం, ప్రత్యేకమైన సంరక్షణ, దినచర్య..కర్ణాటకలోని అథాని తాలూకాలోని శిరూర్ గ్రామానికి చెందిన బాలు హజారే తన ఎద్దుల ద్వారా కోట్ల రూపాయలు సంపాదించాడు. తన ఎద్దులు తన పొలాలను దున్నడానికి మాత్రమే కాకుండా తన జీవితాన్ని సుసంపన్నం చేసుకోవడానికి కూడా ఉపయోగిస్తాడు. ఎద్దుల పట్ల ఆయనకున్న ప్రేమ ఆయనకు లక్షలాది రూపాయలు సంపాదించిపెట్టింది. కీర్తిని సంపాదించిపెట్టింది. గౌరవాన్ని సంపాదించిపెట్టింది. ఈ ప్రయాణంలో ఆయన సోదరుడు అప్పా కూడా సమాన భాగస్వామి. గత ఐదు సంవత్సరాలుగా హజారే బ్రదర్స్ వారు పాల్గొన్న ప్రతి ఎడ్లబండి పందెంలోనూ విజయం సాధించారు.